క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి



భోజనం రుచిచూస్తున్న అధికారులు

తాండూర్: విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన ప్రకారం రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో మల్లేశం, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. విద్యార్థుల కోసం వండి సిద్ధంగా ఉంచిన భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల స్నానానికి వేడినీళ్లు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అధికారుల వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

దండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకెరవి డిమాండ్ చేశారు. మండలంలోని కోయపోచగూడలో సోమవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా, ఏదీ కూడా పూర్తిస్థాయిలో హామీలు అమలు కాలేదని విమర్శించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుభూములకు హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

28 నుంచి యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బెల్లంపల్లి: నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఈనెల 28,29,30 తేదీల్లో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ (విద్య వైజ్ఞానిక) మహాసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజావేణు తెలిపారు. బెల్లంపల్లిలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మహాసభల వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంతోపాటు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మహాసభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ మహాసభకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, తెలంగాణ విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి దేవదాస్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.లత, జి.తిరుపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలి



సర్వే తీరును పరిశీలిస్తున్న ఎంపీడీవో

బెల్లంపల్లిరూరల్: గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో ఆర్.మహేందర్ అన్నారు. బెల్లంపల్లి మండలం లంబాడీతండా, గురిజాల, మాల గురిజాల దుగ్నెపల్లి, పెర్కపల్లి గ్రామాల్లో చేపడుతున్న సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా వివరాలు నమోదు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈనెల 30లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. అనంతరం పలు అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఒంటి కాలిపై నిరసన



ఒంటి కాలిపై నిరసన చేపట్టిన ఎస్ఎస్ఏలు

మంచిర్యాలఅగ్రికల్చర్: విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు ఒంటి కాలుపై నిల్చొని నిరసన చేపట్టారు. జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుమలత, రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని సమ్మె చేస్తున్న పరిష్కరించడం లేదన్నారు. సీపీఎం చెన్నూర్ ఏరియా కార్యదర్శి బొడంగి చందు, తదితర సంఘాలు ఈ సమ్మెకు సంఘీభావం తెలిపారు.

సింగరేణి ఆవిర్భావ వేడుకలు

- పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులు



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గనిలో సోమవారం సింగరేణి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి టి.శ్రీనివాస్ పాల్గొని సింగరేణి పతాకావిష్కరణ చేశారు. అనంతరం సింగరేణి గేయం ఆలపించి ఉద్యోగులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ దేశానికే వెలుగులు పంచుతుందన్నారు. 135 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఉన్న సింగరేణి నేడు ఎంతోమందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, గని మేనేజర్ బ్రహ్మాజీ, ప్రాజెక్టు ఇంజినీర్ నాగరాజు, రక్షణ అధికారి సంపత్, పిట్ సెక్రెటరీ మోతే లచ్చన్న, అధికారుల సంఘం ప్రతినిధి కమ్రుద్దీన్, సంక్షేమాధికారి బొంగోని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేబీఎస్ ఆధ్వర్యంలో..

సింగరేణి కార్మిక బిడ్డల సంఘం(ఎస్కేబీఎస్) ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ బస్టాండ్‌లోని కార్మికుని విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ చేశారు. నాయకులు బింగి సదానందం, కాటం రాజు, తేజ, ప్రజ్వల్, వావిలాలరాజేశ్, జీవన్, బన్నీ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

మేడ్చల్ జిల్లాలోని కొర్రెముల ఏరియాలోని సుప్రబాత్ టౌన్‌షిప్‌లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షులు దండం రాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాట్లాడుతూ 40 ఏళ్లు కష్టపడి దేశానికి వెలుగునిచ్చిన రిటైర్డ్ కార్మికులకు తక్కువ పెన్షన్ వస్తుందన్నారు. తగిన వైద్య సౌకర్యాలు ఉండటం లేదన్నారు. బొగ్గు సంస్థ యజమాన్యాలు, ప్రభుత్వాలు కనీస పెన్షన్ రూ.15 వేలు చెల్లించాలని, అన్ని వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ నాయకులు బుచ్చిరెడ్డికి భీష్మ అవార్డు అందించి శాలువాతో సత్కరించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె భీరయ్య, సలహాదారులు ఉమాకార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నర్సింగ్‌రావు, గీసా కనకయ్య, కార్యవర్గ సభ్యులు జీవ రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ, రాజనర్సు, ఏ.ప్రభాకర్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు



కార్మిక విగ్రహానికి పూలమాల వేస్తూ..

కాంట్రాక్ట్ కార్మికుల నిరసన



మందమర్రిరూరల్: నిరసనలో పాల్గొన్న కార్మికులు

శ్రీరాంపూర్: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ డివిజన్‌లో సోమవారం కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోలిండియా వేతన ఒప్పందాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు చేసిన ఒప్పందాలు సింగరేణిలో అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైన తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్, సహాయ కార్యదర్శి కాసిపేట రాజేశం తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం వివక్షచూపుతోందని ఆరోపిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీ లు ధరించి నిరసన తెలిపారు. సీఐటీయూ అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఏరియాలోని కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



హాజీపూర్‌లో రైతులను సన్మానిస్తున్న అధికారులు, ఎఫ్‌పీసీ సభ్యులు

బెల్లంపల్లి: దివంగత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని బెల్లంపల్లిలో జాతీయ రైతు దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతు హక్కుల సాధనసమితి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ కార్యాలయంలో రైతు దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగతి రవి, జిల్లా అధ్యక్షుడు ఇందూరి తిరుపతి, ఏవో ప్రేమ్‌కుమార్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేకించి పండించిన పంట ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడానికి, రైతులకు హక్కులు కల్పించడానికి పాలక ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఇతర దినోత్సవాల మాదిరిగానే జాతీయ రైతు దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్గం మణికంఠ, రైతు నాయకులు కొండపల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: రైతు దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ద్వారక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, పలువురు రైతులను సన్మానించారు. గుడిరేవు పాఠశాల విద్యార్థులు పంటక్షేత్రానికి వెళ్లి రైతులు, రైతు కూలీలకు పూలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. హెచ్‌ఎంలు నీరటి సురేశ్, బుచ్చన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండల కేంద్రంలోని హాజీపూర్ రైతు ఉత్పత్తి సంఘం(ఎఫ్‌పీసీ) ఆధ్వర్యంలో సోమవారం రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలో ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులను సన్మానించారు. ఏవో కృష్ణ, ఎస్‌బీఐ లీడ్ బ్యాంక్ అధికారి సాగర్, ఎఫ్‌పీసీ అధ్యక్షుడు వినయ్‌ప్రకాశ్‌రావు, డైరెక్టర్లు శంకర్, శ్రీనివాసరావు, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

సీసీఎల్ వర్క్‌షాప్‌కు ఎంపిక

కాసిపేట: సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ వర్క్‌షాప్ (సీసీఎల్) కాసిపేట మోడల్ స్కూల్ సైన్స్ టీచర్ జాడి ప్రవీణ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఖలీల్ తెలిపారు. సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ అనేది ఐఐటీ గాంధీనగర్‌లో ఉన్న ఇంటర్ డిసిప్లినరి ల్యాబ్ ద్వారా 20 వేల మంది ఉపాధ్యాయులకు వివిధ అంశాల్లో శిక్షణ అందించారు. రాష్ట్రం నుంచి తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని ప్రవీణ్ తెలిపారు. డీఈవో యాదయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆయన్ను అభినందించారు.

సంక్షిప్త వార్తలు

పోతన్‌పల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్

జైపూర్: భీమారం మండలం పోతన్‌పల్లి గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, డయల్ 100, గుడుంబా నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం భీమారం ఎస్సై శ్వేత మాట్లాడుతూ సైబర్‌నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు ఫోన్ చేసి వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100కి ఫోన్ చేయాలన్నారు. శ్రీరాంపూర్, జైపూర్ ఎస్సైలు సంతోశ్, నాగరాజు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ చేయాలి

లక్సెట్టిపేట: మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. నాయకులు రాజు, విక్రమ్, మొగిలి, రమేశ్, రాజలింగు, సత్తన్న, ప్రేమ్‌సాగర్, శాంతికుమార్, రవి, శివకుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు బంద్

బెల్లంపల్లి: బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పత్తి కొనుగోలు ఈనెల 25, 26 తేదీల్లో నిలిపివేస్తున్నట్లు ఇన్‌చార్జీ కార్యదర్శి ఎస్.భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్ పురస్కరించుకుని రెండు రోజులు వరుసగా సెలవులు ప్రభుత్వం ప్రకటించడంతో రేపల్లెవాడ శివారులోని ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులో కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు గమనించాలని కోరారు.

కిరాణా షాపుల్లో తనిఖీలు

జైపూర్: భీమారం మండల కేంద్రంలోని పలు కిరాణాషాపుల్లో అటవీ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. సంక్రాంతి సందర్భంగా షాపుల్లో విక్రయించే గాలిపటాలకు ఎట్టి పరిస్థితుల్లో చైనామాంజా వివినియోగించొద్దని సూచించారు. చైనా మాంజా వల్ల జరిగే నష్టాలను యాజమానులకు వివరించారు. డిప్యూటీ రేంజర్ సుధాకర్, ఎఫ్‌బీవోలు శివకుమార్, బానేశ్ ఉన్నారు.

మాఊరి సేవా సంఘం వార్షికోత్సవం

మందమర్రిరూరల్: ఊరు మందమర్రిలోని మాఊరి సేవా సంఘం వ్యవస్థాపకుడు ఇబ్రహీం ఇంటి వద్ద సంఘం వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి మల్లయ్య హాజరై గ్రామంలోని పలువురికి నిత్యావసర సరుకులు అందించి అన్నదానం చేశారు. సంఘం అధ్యక్షుడు పెద్ది రాజన్న, సభ్యులు ముజాయిద్, బీంసేన్, మహేందర్, ఇస్మాయిల్, రాజేశ్, అంజి, మహేశ్ ఉన్నారు.

గణిత ప్రదర్శనలు

కాసిపేట: గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులు సోమవారం గణిత ప్రదర్శనలు చేపట్టారు. ఎంఈవో వెంకటేశ్వరస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామానుజంను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈసందర్భంగా గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ సంతోష్‌ను సన్మానించారు. స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎం సాంబమూర్తి, ఉపాధ్యాయులు రమణారెడ్డి, సుధారాణి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం



కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి: పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంలాంటివని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. ఏఎంసీ ఏరియాలో ఉన్న క్యాంపు కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గంలోని 195 మంది లబ్ధిదారులకు సోమవారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందన్నారు. ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ చైర్‌పర్సన్ జె.శ్వేత, డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఓవరల్ చాంపియన్ షిప్ కైవసం



కప్ అందుకుంటున్న విద్యార్థులు

చెన్నూర్: మంచిర్యాలలో జరిగిన సీఎంకప్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చెన్నూర్ ఓవరల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకుంది. పట్టణానికి చెందిన జ్యోతిబాపూలే, కస్తూర్బా, శార్వాణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, డిగ్రీ కళాశాల విద్యార్థులు జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో పరుగుపందెం, జావెలిన్ త్రో, లాంగ్‌జంప్, హైజంప్‌లో ప్రతిభ కనబర్చారు. ఓవరల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్న వారికి కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం రాత్రి కప్ అందజేశారు. అథ్లెటిక్స్ అధ్యక్షుడు రామయ్య, పీఈటీలు అనిత, విజయ్‌కుమార్, పీడీలు, ప్రిన్సిపాళ్లు ఫణిరాజా, సుమలత, కేవీఎం ప్రకాశ్‌రావు, శ్రావణ్‌కుమార్‌రెడ్డి వారిని అభినందించారు.

అనుమతులు వద్దు

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో గిరిజన చట్టం 1/70 నిబంధనలు అమల్లో ఉన్నందున అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దని ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం నాయకులు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం అందించారు. పెద్ది భార్గవ్, రాజేష్, పృథ్వీరాజ్ ఉన్నారు.

షెడ్డు ఏర్పాటు చేయాలని

జైపూర్: భీమారం మండల కేంద్రంలో 108 వాహనం నిలపడానికి తాత్కాలికంగా షెడ్డు ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు, యువకులు కోరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, యువకులు కలిసి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

తాండూర్: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఎంఈవో మల్లేశం, ఎస్సై కిరణ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని విద్యాభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభపద్ధతిలో బోధించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అనంతరం పలువురు విద్యార్థులు, పోషకులను సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్‌కుమార్ పాల్గొన్నారు.

టీఎన్‌జీవో సభ్యత్వ నమోదు

చెన్నూర్: పట్టణంలోని ఫారెస్ట్, ట్రెజరీ కార్యాలయాల్లో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు చేపట్టారు. చెన్నూర్ యూనిట్ అధ్యక్షుడు అభిషేక్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, నాయకులు కిరణ్, వేణుగోపాల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పనులకు బ్రేక్



మైదానంలో పోసిన మట్టి కుప్పలు

- అర్ధంతరంగా నిలిచిన మినీ స్టేడియం
- పిల్లర్లదశలోనే పనులు
- ఐదేళ్లుగా అసంపూర్తిగా నిర్మాణం



నిలిచిన మినీ స్టేడియం పనులు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్మిస్తున్న మినీ స్టేడియం పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. గత బీఆర్‌ఎస్ 2019లో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.75 లక్షలతో మినీ స్టేడియం నిర్మాణం మంజూరుచేసింది. రెండువైపులా 'ఎల్'ఆకారంలో రోడ్డు వైపున షాపింగ్ కాంప్లెక్స్, లోపలి వైపు గ్యాలరీ ఏర్పాటుతో మినీ స్టేడియాన్ని నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. మూడు నెలల తర్వాత మున్సిపాలిటీ అనుమతులు రావడంతో 2020 జనవరిలో పనులు ప్రారంభించారు. ఐదేళ్లయినా పనులు పిల్లర్లదశలో ఉన్నాయి. నిధులు సరిపోకనే సంబంధిత కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు.

నిధులు లేకనే..

ఒక వైపు గ్యాలరీ, మరో వైపు పిల్లర్ల దశలో పనులు చేపట్టి వదిలేశారు. అప్పటికే నిధులు సరిపోయాయి. మిగతా నిధులు లేకనే పనులు అర్ధంతరంగా నిలిపివేశారు. దీంతో స్థానికులు, క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. కళాశాలకు పక్కా భవనం మంజూరుతో పనులు ప్రారంభించి స్లాబ్ లెవల్ వరకు చేరింది. కళాశాలకు ఉపయోగపడే మట్టిని మైదానంలో ఇతర సామగ్రిని నెలల తరబడి అలాగే ఉంచుతున్నా రు. దీంతో మైదానం మట్టి కుప్పలతో నిండిపోయింది. విద్యార్థులు ఆడుకునేందుకు, స్థానికులు ఉదయం వాకింగ్ చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైన అధికారులు పట్టించుకుని మినీ స్టేడియం పనులు ప్రారంభించి త్వరగా పూర్తిచేసేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

నిధులు లేకనే

నిధులు లేకనే మినీ స్టేడియం పనులు అర్ధంతరంగా నిలిపివేశారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తేనే పనులు ప్రారంభిస్తాం.

– కల్లెడ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్, లక్సెట్టిపేట

కలిసినడుద్దాం..

- ఆరోగ్యాన్ని కాపాడుకుందాం
- చెన్నూర్‌లో వాకర్స్ అసోసియేషన్లు ఏర్పాటు
- ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్



చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

చెన్నూర్: ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు మనిషి బిజీబిజీ జీవనాన్ని సాగిస్తున్నాడు. ఉరుకుల పరుగుల జీవితంలో పలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమంటూ చెన్నూర్ వాకర్స్ అసోసియేషన్లు ఏర్పాటు చేసుకుని నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యుల తీరుపై కథనం.

వాకర్స్ అసోసియేషన్స్..

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బతుకమ్మ వాగులకు చెందిన రెండు వాకర్స్ అసోసియేషన్లు ఏర్పాటు చేశారు. సభ్యులు మైదానాల్లో ఆరోగ్యం కోసం వాకింగ్ చేయడమే చేస్తున్నారు. ఇందులో సీనియర్ సిటిజన్లతోపాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు ఉన్నారు.

సామాజికసేవ కార్యక్రమాలు

వాకర్స్ అసోసియేషన్ కేవలం వాకింగ్ చేయడమే కాదు. ప్రజాశ్రేయస్సు కోసం నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటున్నారు. వేసవిలో మూడునెలల పాటు పెరుగన్నం, చల్లని నీరు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గత ఐదేళ్లుగా కొనసాగిస్తున్నారు. నిరుపేద క్రీడాకారులు, విద్యార్థులకు క్రీడా, విద్యాసామగ్రి అందజేసి ఉదారత చాటుకుంటున్నారు.

జీవితంలో వాకింగ్ భాగమే



జీవితంలో వాకింగ్‌ను భాగం చేసుకోవాలి. వాకింగ్ ద్వారా ఆరోగ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుంది. వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఏడేళ్లు అవుతుంది. నేటివరకు ప్రతిరోజు నడుస్తున్నాం. సామాజిక సేవ అసోసియేషన్‌లో భాగమే.

– మేకల రామస్వామి, ఉపాధ్యాయుడు, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి

ఎన్ని పనులున్నా..



ఉద్యోగరీత్యా ఒక్కోసారి ఉదయం ఆఫీసుకు వెళ్లాల్సి వస్తుంది. ఎన్ని పనులు ఉన్నా మైదానానికి వచ్చి వాకింగ్ చేసిన తర్వాతే ఆఫీస్‌కు బయల్దేరుతున్నా. గత ఐదేళ్ల నుంచి వాకింగ్ చేస్తున్నా. ప్రతి ఒక్కరూ ఉదయం వాకింగ్ చేస్తే చాలా మంచిది.

– చింతభట్ల మధుసూదన్, ప్రభుత్వ ఉద్యోగి

బీజేపీలో సముచిత స్థానం కల్పించాలి



ఎంపీపీ ఈటల రాజేందర్‌తో నాయకులు

మంచిర్యాలటౌన్: బీజేపీలో బలహీన వర్గాల వారికి సముచితస్థానం కల్పించి న్యాయం చేయాలని జిల్లా నాయకులు సోమవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, అశోక్ వర్ధన్, తిరుపతి, మున్నారాజ్ సిసోడియా, నాగేశ్వర్‌రాజు, లాల్‌యాదవ్, రమేశ్, కేశవరెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్ ఉన్నారు.

షీటీం సేవలపై అవగాహన

దండేపల్లి: మహిళా శిశుసంక్షేమ శాఖ ఆదేశాల మేరకు దండేపల్లి శ్రీలక్ష్మీ మండల సమాఖ్య కార్యాలయంలో షీటీం జిల్లా మహిళా సాధికార హబ్ ఆధ్వర్యంలో షీటీం సేవలపై సోమవారం అవగాహన కల్పించారు. షీటీం విధులను గురించి వివరించారు. బాల్యవివాహాలు, పోక్సో చట్టాలు, హెల్ప్ లైన్లగురించి తెలియజేశారు. జిల్లా షీటీం కానిస్టేబుల్ శ్రావణ్‌కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి పాల్గొన్నారు.